

## శివ్వంపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బుర్ర మురళి గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

2లో




సోమవారం 05-1-2026 | పేజీలు : 10





# ఉన్నత స్థానాలను అధిరోహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 04 : శీతాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులు చలికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు బొకేలు బదులు విద్యార్థులకు ఉపయోగపడే దుప్పట్లు రగ్గులు అందించాలని విస్తృత ప్రచారం చేసిన నేపథ్యంలో దీనికి స్పందించిన జిల్లా అధికారులు, వారి సిబ్బంది ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర సందర్భంగా పెద్ద ఎత్తున అందించిన బ్లాంకె-ట్స్, ను.నార్సింగ్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ విద్యార్థులకు 65 బ్లాంకె-ట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భం గా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని సౌకర్యాలతో చదువుకోగలిగే వాతావరణాన్ని ఏర్పరచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కష్టపడి చదివిఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత హాస్టల్ వార్డెన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మిన విక్రయించిన కఠిన చర్యలు: ఎస్ఐ కె.రామకృష్ణ



**నాగల్ గిద్ద జనవరి 04:** మండల కేంద్రం, మండల పరిధిలోని సంక్రాంతి పండుగకు సందర్భం గా షాపుల్లో గాలి పటాలతో పాటు చైన మాంజా అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. పక్షలను ఎగరనిద్దామని చైనా మాంజాతో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉశీడాలని, గాలి పటాలు ఎగరడం కోసం వినియోగించే మాంజాలకు పూత పూసిన నైలాన్, సింథటిక్ దారాలు పక్షలకు, పర్యావరణానికి, మనుషులకు హాని కల్గిస్తాయని, జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించ బడిందన్నారు. ఈ యొక్క చైనా మాంజాను నిల్వచేసిన, రవాణా చేసిన, విక్రయించిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎస్ఇసి 223,125 బిఎన్ఎస్, ఎస్ఇసి 5,15 పర్యావరణ పరిరక్షణ చట్టం కింద కేసులు నమోదు చేయ్యడం జరుగుతుందన్నారు. చైనా మాంజాను ఎవరైనా తయారు చేసిన లేదా అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు (లేదా) డయల్ 100 గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని కల్హేర్ ఎస్ఐ కె. రామకృష్ణ తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు భారం కాదు.. బాధ్యత

### ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి



నర్సాపూర్, జనవరి 04 (ప్రజాజ్యోత) ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను భారంగా భావించకుండా, తమ బాధ్యతగా గుర్తించాలని ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఆదివారం నర్సాపూర్ చౌరస్తా వద్ద పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో వాహన తనిఖీలు మరియు చైతన్యపరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ ధరించి, వాహానానికి సంబంధించిన అన్ని పత్రాలను సక్రమంగా కలిగి ఉన్న వాహనదారులను ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి శాలువాతో సన్మానించారు. అలాగే సీట్ బెల్ట్ ధరించి నిబంధనలు పాటిస్తున్న కారు డ్రైవర్లను ప్రత్యేకంగా అభినందించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి, కౌన్సెలింగ్ నిర్వహించి, చిన్న చిన్న పొరపాట్లు నిండు ప్రాణాలను బలితీసుకుంటాయని, తద్వారా కుటుంబాలు రోడ్డున పడతాయన, ఆయన వాహనదారుల్లో మార్పు కలిగించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మొహమ్మద్దీన్, పోలీస్ సిబ్బంది షరీఫ్ మరియు తదితరుల పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లాలో ఆర్టిస్ట్ యూనియన్ ఏర్పాటు ఉ తెలంగాణ స్టేట్ కమిటీలోకి జిల్లా ఆర్టిస్టుల ప్రవేశం

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 04:** నిర్మల్ జిల్లాలో నూతనంగా ఆర్టిస్ట్ యూనియన్ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాకారులను ఏకతాటిపైకి తీసుకొచ్చి, తెలంగాణ రాష్ట్ర ఆర్టిస్ట్ యూనియన్ స్టేట్ కమిటీలో వారికి సభ్యత్వం కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ఆర్టిస్టులందరినీ పేరుపేరునా ప్రమాణస్వీకారం చేయించి,యూనియన్ పట్ల బాధ్యతలు,లక్ష్యాలు,కళాకారుల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు.అనంతరం నేషనల్ కమిటీ తరపున ప్రచార కార్యదర్శిగా గుద్దేటి ఆంజనేయులుని ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఆయన మాట్లాడుతూ,కళాకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం,కళారంగ అభివృద్ధికి యూనియన్ ద్వారా సహకారం అందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ ఆర్టిస్ట్ యూనియన్ ఏర్పాటుతో నిర్మల్ జిల్లాలోని కళాకారులకు సరైన గుర్తింపు,ఐక్యత, భవిష్యత్‌లో మరిన్ని అవకాశాలు కలుగుతాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ కళాకారులు,యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు

## పాఠశాల భవనం నిర్మించారు.. పెయింటింగ్ మరిచారు.




సిర్గాపూర్ జనవరి 04(ప్రజాజ్యోతి) :సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామ పాఠశాల భవనం ꞉మన ఊరు మన బడి꞉లో నిర్మించిన భవనం అసంపూర్తిగా వెక్కిరిస్తోంది. ఐదు గదులు, డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తైనా, కాంట్రాక్టర్కు బిల్లులు రాకపోవడంతో పెయింటింగ్ పనులు నిలిచిపోయాయి. గదుల కొరతతో తప్పనిసరి పరిస్థితుల్లో పెయింటింగ్ లేని గదుల్లోనే తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి బకాయిలు చెల్లించి, పాఠశాలకు కొత్త శోభ తీసుకురావాలని కోరుతున్నారు.

## శివ్వంపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బుర్ర మురళి గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 04:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నాడు గోమారం గ్రామ శివారులోని ప్రవేట్ ఫంక్షన్ హాల్లో మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను వాట్సాప్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఘనంగా సన్మానించారు, అనంతరం సర్పంచుల ఫోరం కార్యవర్గ ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫోరం కార్యవర్గాన్ని ఈ విధంగా ఎన్నుకున్నారు: ఉపాధ్యక్షులు: రూపులా తండా సర్పంచ్ మాలోత్ కిషన్, రత్నాపూర్ సర్పంచ్ కండేగారి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి:శభాష్‌పల్లి సర్పంచ్ అయ్యంగారి యాదగిరి, కార్యదర్శులు:ఆలీడి ఉమా శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి తండా సర్పంచ్ లక్ష్మ గేమ్ సింగ్, గుండ్లపల్లి సర్పంచ్ మమత నరసింహ యాదవ్, దొంతి సర్పంచ్ నీరుడి మమత మురళీకృష్ణ, కోశాధికారి: గోమారం సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు: చింతకాయల కుమార్, రావెల్లి సాయిలు, ఆంజనేయులు, కేతావత్ లక్ష్మ, దుర్గే నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపట్లూరి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెనిజులా పై అమెరికా దాడి, వెనిజులా అధ్యక్షుడి అరెస్ట్ ను ఖండిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం

### వెనుజులపై అమెరికన్ దాడిని ఖండించండి

### స్వతంత్ర దేశంపై అమెరికా పెత్తనం ఏమిటి

### ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలి

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్




జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )ఆదివారం జహీరాబాద్ శ్రామిక్ భవన్ నుంచి తహసీల్దార్ రోడ్ వరకు వెనుజుల పై అమెరికా దాడినీ నిరసిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ వెనిజులపై దాడిని ప్రపంచం మొత్తం ఖండించాలని, ఒక స్వతంత్ర దేశం పై అమెరికా పెత్తనం ఏమిటి అని ప్రశ్నించారు. టెర్రరిస్టుల కంటే భయంకరంగా అమెరికన్ సైన్యం వివహరించిందని, ఒక దేశ అధ్యక్షుడు భవనంపై రాత్రిపూట దాడి చేసి, ప్రజల అధ్యక్షుడిని అతని భార్యని కిడ్నాప్ చేయడం ఏమిటి అన్నారు. ఇలాంటి పనికి అమెరికాకు ఎవరు హక్కు ఇచ్చారని ఆయన అన్నారు, దీనిని అన్ని దేశాలు తీవ్రంగా ఖండించాలనీ అన్నారు. అమెరికన్ సామ్రాజ వాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలనీ, గత అనేక సంవత్సరాల నుంచి వెనుజుల దేశాన్ని స్వాధీనం చేసుకోవాలని, తమ చెప్పు చేతిలో ఉంచుకోవాలని అమెరికా కోరుకున్నదని, వెనుజులలో ప్రపంచంలోనే ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలను అమలు చేస్తున్న దేశమని, అది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. వెనిజులలో ఇంధన నిక్షపాలు గనినీయంగా ఉన్నాయని, ఇంధనం పైన పెత్తనంకోసమే అమెరికన్ దాడి చేసిందని అన్నారు. ఇప్పటి వరకు వెనుజుల అధ్యక్షులు భార్య ఎక్కడ ఉందో కూడా ప్రకటన చేయ లేదని అన్నారు,అధ్యక్షుడిని,ఆయన భార్యను వెంటనే మీడియాకు చూపించాలని డిమాండ్ చేశారు. ఐక్య రాజ్య సమితి జోక్యం చేసుకో వాలని కోరారు. వెనిజుల నుంచి అమెరికన్ సైన్యం వెంటనే వెనుకకు పోవాలని ఆయన అన్నారు. అమెరికన్ దాడిని భారత దేశం, ప్రజలందరూ, సంఘాలు, పార్టీలు ఖండించా లని పోరాటంలోకి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేష్, నారాయణ, సందీప్ రెడ్డి, గుండప్ప, మొగులయా తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ ప్రజల క్షమం కోసం కంటికి రెప్పలా చూస్తా కష్ట సుఖా ల్లో తోడుంటా మీ చిరునవ్వే నా శ్వాస బస్వారాజ్ పటేల్ మాజీ ఎంపీటీసీ అడ్వకేట

నారాయణఖేడ్ జనవరి 3 సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం తొర్నల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అడ్వకేట్ గూడూరు గ్రామానికి చెందిన రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని శనివారం రమేష్ గృహానికి వెళ్లి ఆరోగ్యానికి శక్తినిచ్చే పండ్లను అందించారు. అధైరపడవద్దని అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగ మాజీ ఎంపీటీసీ అడ్వకేట్ బస్వారాజ్ పాటిల్ మాట్లాడుతూ.....తొర్నల్ గ్రామ ప్రజల క్షమం కోసం ఎల్లప్పుడు కంటికి రెప్పలా చూస్తా నాని, పేద ప్రజల కష్ట సుఖా ల్లో తోడుంటా నాని, ప్రజల చిరునవ్వే నా శ్వాస అని తెలిపారు. గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ గ తనయుడు సంగమేశ్వర్ పాటిల్ ను అత్యధికంగా మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్ననన్నారు. నా లక్ష్యం ,నా సంకల్పం గ్రామ సర్వముఖ అభివృద్ధికి నా వంతు కృషి ఎప్పటికీ ఉంటుందని తెలిపారు. పసి పిల్ల నుండి పండు ముసలి వరకు సేవా, ప్రేమ భావంతో కలిసిమెలిసి ఒకే కుటుంబంల ఉందామన్నారు. సర్పంచ్ ఎన్నిక ఒక ఆట అని గెలుపు ఓటములు సాధారణమని ఈ ఆటలో అందరం గెలిచామని ఎ పనులున్నా కలిసికట్టుగ పార్టీల కతీతంగ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దు కొందామన్నారు.

## ప్రజా సమస్యలు ప్రభుత్వశీ దృష్టి కి తెచ్చే రిపోర్టర్ల బతుకుల్లో చీకట్లు ప్రభుత్వం ఆదుకోవాలి ఎస్సి ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి సంతోష్ కుమార్



నారాయణఖేడ్ జనవరి 3 (ప్రజా జ్యోతి) ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారానికి కారకులైన రిపోర్టర్ల కు ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబాలను ఆపద సమయాల్లో ప్రభుత్వశీ అ దుకోవాలని ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ సంతోష్ కుమార్ ఆదివారం తెలిపారు. ప్రభుత్వాలు మారిన సమాజానికి వెట్టి చాకిరి చేస్తున్న అర్హులైన రిపోర్టర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో గాయపడిన, మరణించిన రిపోర్టర్ల కుటుంబాలు రోడ్డుపాలవుతున్నాయని, అర్హులైన రిపోర్టర్లకు సంక్షమ పథకాలల్లో ప్రాధాన్యత, సంక్షమనీది, ఆరోగ్య భద్రత, ఇన్సూరెన్స్ సౌకర్యం, 55 సంవత్సరాలు పూర్తి ఐన రిపోర్టర్ కు పెన్షన్ సౌకర్యం, అరులైన వారికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన రీపోర్టర్ రాములు కు పరామర్శించామన్నారు. ఈ కార్యక్రమం లో నారాయణఖేడ్ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి గణపతి పాల్గొన్నారు.

# భక్తుల కొంగుబంగారం శ్రీ నల్ల పోచమ్మ తల్లి



### నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు

### ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకుని

### బోనమెత్తిన మహిళలు విందు వినోదాలతో బంధువులు

### శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జే అంటూ మారుమ్రోగిన ఆలయం

కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 4 కోరిన కోరికలను తీర్చి భక్తుల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు . ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు.

ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు

సకల సౌకర్యాలను కల్పించారు.

ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై పోలీసుల వినూత్న అవగాహన కార్యక్రమం

## హెల్మెట్ ధరింపుతోనే ప్రాణ భద్రత- ఎస్ఐ రాజు




**వెల్దుర్తి ప్రజా జ్యోతి జనవరి 4** రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని కుకునూర్ చౌరస్తా వద్ద పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో చేపట్టగా, హెల్మెట్ ధరించని వాహనదారులకు గులాబీ పూలు అందజేస్తూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అదే సమయంలో హెల్మెట్ ధరించి నియమాలను పాటించిన వాహనదారులను శాలువాలతో సన్మానించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ఇది తమ ప్రాణాలను కాపాడుకోవడంలో ఎంతో కీలకమని తెలిపారు. ముఖ్యంగా ప్రధాన రహదారులపై ప్రయాణించే సమయంలో రోడ్డు మలుపుల వద్ద ముందు, వెనుక వాహనాలను గమనిస్తూ జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. పోలీసుల ఈ వినూత్న కార్యక్రమానికి వాహనదారుల నుంచి మంచి స్పందన లభించింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామైక్య సంఘం భవనానికి తీర్మానాలు

సిర్గాపూర్ నవరి 04(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ప్రతి జీపీకి గ్రామైక్య సంఘ భవనం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో భవనానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయనున్నారు. ప్రభుత్వ ఆదేశం మేరకు గ్రామాల్లో సర్పంచులు పంచాయతీ తీర్మానాలు చేస్తున్నారు. సిర్గాపూర్ మండలం, మండల పరిధిలోని 17 గ్రామాల భావనలు నిర్మించునున్నటు తీర్మానం కాపీలు సంఘాలకు నివేదించారు





## కార్మిక ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యం

### విశాఖలో సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలు

**కొండాపూర్ ప్రజా జ్యోతి** అఖిల భారత మహాసభలు విశాఖపట్నంలో సీఐటీయూ 18వ ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభలకు క్రౌన్ బీర్ యూనియన్‌కు చెందిన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ మహాసభల్లో క్రౌన్ బీర్ యూనియన్ జనరల్ సెక్రటరీ పరమేష్, వైస్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, కోశాధికారి శ్రీధర్ గౌడ్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల రవి, రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివయ్య, నాయిని రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు, హక్కుల పరిరక్షణ, యూనియన్ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లపై నేతలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్మిక ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ఈ మహాసభలో నేతలు పిలుపునిచ్చారు. ఈ మహాసభలు కార్మిక ఉద్యమానికి దిశానిర్దేశం చేయడంలో కీలకంగా నిలిచాయని యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. దొంతి గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ముదిరాజ్ కుటుంబీకులు సహకరించాలి,,

### బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 04: మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల కులదైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి ముదిరాజ్ కుటుంబీకులు ఏకమై ముందుకు రావాలని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని త్వరలోనే నిర్మించాలనే ఉద్దేశంతో ముదిరాజ్ కుటుంబీకులు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిపారు. ఇటీవల దేవాలయ నిర్మాణంపై నిర్వహించిన సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించామని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు సుక్క శ్రీనివాస్,సుక్క మల్లేశం,చిన్నగారి మల్లేష్, కుల్లగారి శేఖర్,కొత్త యాదగిరి,జెసిబి పిట్ల సత్యనారాయణ తదితర ముదిరాజ్ రాజకీయ నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించినట్లు తెలిపారు. తొందరలోనే ముదిరాజ్ కుటుంబీకులందరూ కలిసి పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి సిద్ధంగా ఉన్నారని బుద్ధుల బిక్షపతి పేర్కొన్నారు. ఈ పవిత్ర కార్యానికి ముదిరాజ్ కులస్తులంతా పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎక్స్‌పోజర్ సందర్శనలతో విద్యార్థుల్లో జ్ఞానం–ఆత్మవిశ్వాసం





### పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 04** ఎక్స్‌పోజర్ సందర్శన కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులు నాగార్జున సాగర్, కృష్ణానది బోటింగ్, నాగార్జునకొండ లోని మ్యూజియం, పవర్ గ్రిడ్ మరియు బుద్ధ వనంలను సందర్శించారు. ఈ విద్యా పర్యటనలో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎక్స్పోజర్ విజిట్ ద్వారా విద్యార్థులకు సిద్ధాంతపరమైన పాఠాలకు అనుబంధంగా వాస్తవ అనుభవం లభిస్తుందన్నారు. పుస్తకాల్లో చదివిన అంశాలను ప్రత్యక్షంగా చూసి అర్థం చేసుకునే అవకాశం ఈ కార్యక్రమం కల్పిస్తుందని తెలిపారు. ఎక్స్పోజర్ విజిట్ వల్ల విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరగడంతో పాటు, ఇండస్ట్రీల్లో పనిచేసే విధానం, ఆధునిక టెక్నాలజీ, పరికరాలు, మేనేజ్‌మెంట్ వ్యవస్థలపై అవగాహన ఏర్పడుతుందని వివరించారు. అలాగే భవిష్యత్తు కెరీర్ అవకాశాలపై స్పష్టత రావడంతో పాటు, కొత్త స్కిల్స్ అభివృద్ధి చేసుకునేందుకు ఈ పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఇండస్ట్రీల్లో పనిచేసే వ్యక్తులతో మాట్లాడటం, ప్రశ్నలు అడగడం ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, నెట్‌వర్కింగ్ అవకాశాలు కూడా ఏర్పడతాయని తెలిపారు. ఈ విధమైన సందర్శనలు విద్యార్థుల్లో ప్రేరణను కలిగించి, జీవిత లక్ష్యలను నిర్దేశించుకునే దిశగా మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. ఈ ఎక్స్పోజర్ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్యతో పాటు ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాస రావు, నర్సింహారెడ్డి, విజయ్ మోహన్ రాజ్, రాము, పద్మజ, నవనీత అమూల్య, అర్చన, జయసుధ, శైలజ, రాధిక, ఖదీర్ పాషా, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం సమాజ హితం కోసం పాటుపడదాం సేవలో ఉన్న తృప్తి దేంట్లో లేదు

### వి టూ హెల్ప్ యూ సేవా సంస్థ ప్రతినిధులు బాలప్రసాద్, కృష్ణ ప్రసాద్



**నారాయణఖేడ్ జనవరి 4 (ప్రజాజ్యోతి)** చేయి చేయి కలుపుదాం సమాజ హితం కోసం పాటుపడదాం అని సేవలో ఉన్న తృప్తి దేంట్లో లేదని వి టూ హెల్ప్ యూ సేవా సంస్థ ప్రతినిధులు బాలప్రసాద్, కృష్ణ ప్రసాద్, సావిత్రి రెడ్డి తెలిపారు. వి టూ హెల్ప్ యూ సేవ సంస్థ ఆధ్వర్యంలో స్వెటర్లు పంపిణీ చేశారు.సమాజ హితాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఇతరులకు సాహాయ సహకారాలు అందిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని వి టూ హెల్ప్ యూ సేవా సంస్థ ప్రతినిధులు బాలప్రసాద్, కృష్ణ ప్రసాద్, సావిత్రి రెడ్డి,తెలిపారు. ఆదివారం వి టూ హెల్ప్ యూ

సేవా సంస్థ ఆధ్వర్యంలో కాఠ్జీపూర్ తాండా, కేజీబీవీపీ, బాల సదనంలోని ఆర్థిక అవసరాలున్న విద్యార్థులకు స్వెటర్లు పంపించేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నారాయణఖేడ్ ప్రాంతాల్లో గత మూడు సంవత్సరాలుగా తమ సంస్థ ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి సన్నద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్తలు చంద్రశేఖర్ ఆచార్య, అమర్, రవీందర్, అభిషేక్ మరియు కాంజిపూర్, కేజీబీవీపీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్లుండే తెలంగాణ ఎట్లా ఏ తెలంగాణ రైతు విద్యార్థుల గోస నేడు చూడు జి యం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్

కల్హేర్ నారాయణఖేడ్ జనవరి4 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా కల్హే ర్ మండలంలోని మార్డి గ్రామం లో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ నాయకులు గుబ్బపు మచ్చేందర్ తన స్వగృహంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., గత ప్రభుత్వం మాజీ సీఎం కెసిఆర్ పాలన ఎట్లుండే ఇప్పుడు తెలంగాణ ఎట్లా ఏ అని తెలంగాణ రైతు విద్యార్థుల గోస నేడు చూడు ఎట్లుంది అన్నారు.



నేడు మన ప్రభుత్వ తీరు ఎట్లుందంటే యూరియా కొరతపై రాష్ట్ర రైతంగం అంత కొట్టుమిట్టు ఆడుతున్న వేల నిమ్మకు నీలెత్తినట్టు వ్యవహరిస్తున్నతీరు దేనికి నిదర్శనం ఆలోచించండని,

నాడు కెసిఆర్ ప్రభుత్వంలో రైతన్న ఇంట్లో ఉండి ఆటో వాళ్లకి డబ్బులు ఇస్తే ఇంటి వరకు చేర్చే సందర్భాల్లో అప్పుడు మరి ఇప్పుడు యూరియా సెంటర్లో వద్ద మల్ల చెప్పుల లైన్లో దర్శనమిస్తున్నాయన్నారు.ఈ తీరు ఆనాటి కాంగ్రెస్ రోజులు గుర్తుకురుస్తున్నాయన్నరు. ఈనాడు ప్రజలు వాపోతున్న వైనం అన్నారు.

నేడు రాష్ట్రంలో నీటిపారుదలపై వెక్కిరిచినట్టుగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు ఒకటి గమనించాలన్నారు. ఎన్నడూ లేని విధంగా రాష్ట్రం దేశంలో వరి పండించడంలో మొదటి స్థానాన్ని దక్కించుకుంది అప్పుడు కెసిఆర్ నీటి పారుదలపై కృషికిని దర్శనమే కదా ఇప్పుడు మీరు చెప్పుకుంటున్నదన్నారు.

నిన్నటికి నిన్న మన నారాయణఖేడ్ నియోజకవర్గంలోనీ సిర్గాపూర్ మండల కేంద్రంలో గల ఎస్సీ బాలుర హాస్టల్లో గత పది రోజులుగా కరెంటు, నీటి సదుపాయాలు లేక అరకూర తిండి పెడుతూ విద్యార్థులను హింసిస్తున్న వార్డెన్ కు వ్యతిరేకంగా రోడ్డెక్కిన విద్యార్థులను విషయం పెట్టి చంపుతా? దిక్కున్న చోట చెప్పుకోండి అన్న వైనం నేడు మనం చూస్తున్నాం అన్నారు.

అంతర్జాతీయ స్థాయి పాఠశాలలో నిర్మిస్తాం ఇంటిగ్రేటెడ్ స్కూల్లను నిర్మిస్తాం, సన్నబియాన్నే విద్యార్థులకు పెడుతున్నాం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం నేడు 100 సంవత్సరాల చరిత్ర గల ఉస్మానియా యూనివర్సిటీలోని హాస్టల్ విద్యార్థులకు కూడా సరైన బోజన సదుపాయం కల్పించని దుస్థితిలో ఉందన్నారు.

ఇక నియోజకవర్గంలో రోడ్లు, మంచినీరు తదితర అంశాలపై స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ లు దృష్టి సాధించి మన నియోజకవర్గ ప్రజలకు మేలు చేకూర్చగలరని మనవి చెస్తున్న నన్నారు.

ఈ ప్రెస్ ఈ కార్యక్రమం లో నాగంపల్లి గ్రామ సర్పంచ్ గంగుపటేల్,గౌడ్గావ్ గ్రామ సర్పంచ్ తనజీ పటేల్,సంగ్యం గ్రామ సర్పంచ్ ధర్మానాయక్, పోమ్యనాయక్ తండ సర్పంచ్ వెంకట్ నాయక్, మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ గుబ్బపు జలంధర్,కృష్ణాపూర్ మాజీ ఎంపిటిసి అంజయ్య సాగర్,ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అంర్యనాయక్,కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, చీమలపాడ్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు పటేల్, సీనియర్ నాయకులు మోహన్రావ్ పటేల్,మార్డి బి ఆర్ ఎస్ పార్టీ ఉప అధ్యక్షులు కర్ణం రాజు,గుబ్బపు బబ్రాజు,గుబ్బపు నర్సింలు,నివర్తి, దూదేకుల రఫీద్,తదితరులు పాల్గొన్నారు.



## గంగాయపల్లిలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి కొత్తచెరువు తాండ గ్రామ పంచాయితీ ఇందిరమ్మ చీరలు పంపిణీ

కౌడిపల్లి, జనవరి 4 (ప్రజా జ్యోతి): కౌడిపల్లి మండలంలోని కొత్తచెరువు గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం కింద చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూడ్ దన్ సింగ్ అధ్యక్షతన ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, తండా పెద్దలు, గ్రామ పెద్దలు పాల్గొని లబ్ధిదారులకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మూడ్ దన్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షమ పథకాలు పేదలు, మహిళలు, అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా గ్రామపంచాయతీ కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా మహిళల గౌరవం, ఆత్మవిశ్వాసం పెంపొందించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ పథకం ద్వారా చీరల పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు.గ్రామంలోని ప్రతి అర్హత కలిగిన మహిళకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షమ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## సర్పంచ్ తో సహా 30 మంది చేరిక

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 04: శివ్వంపేట మండలంలోని గంగాయపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌తో పాటు 30 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.**

గంగాయపల్లి గ్రామ సర్పంచ్ సాయిలు సహా పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల రాజిరెడ్డి తెలిపారు. మండల సహకార సంఘం మాజీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో వీరు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గంగాయపల్లి సర్పంచ్ సాయిలు,సందీప్ గౌడ్,తలారి భాస్కర్,బి.యాదగిరి,చిన్న దాసరి కుమార్,సురేష్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల సహకార సంఘం మాజీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,బి. సత్తయ్యతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు ..